# వాషింగ్టన్ తెలుగు సమితి

**Washington Telugu Samithi (WATS)**

# తెలుగు వాణి

## ~ శ్రీ హేవళంబి నామసంవత్సర ~




సంచిక - 2017


Swagath
VEGETARIAN RESTAURANT
**WE DO PARTY CATERINGS**
THANK YOU FOR THE BUSINESS
VISIT AGAIN
Address
14504 NE 20th St, Bellevue,
WA 98007
Phone: (425) 214-5800
facebook.com/SwagathGroceries/


Swagath
INDIAN GROCERIES
Address
14504 NE 20th St, Bellevue,
WA 98007
facebook.com/SwagathGroceries/
Phone: (425) 214-5800

# ఈ సంచిక లో




3 ప్రార్థన

4 మన అధ్యక్షుడి ముందు మాట

7 కార్యవర్గ సభ్యుల ఉగాది శుభాకాంక్షలు

8 ేహావిళంబి నామ ఉగాది

11 మా తెలుగు  బడి చి న్నారులు

15 సుత్తి భాగోతం

17 వాట్స్ తెలుగు బడి

18 అమ్మ పెట్టిన గోరుముద్దలతో

20 పద వినోదం

23 తెలుగు  సంవత్సరాలు

24 సంక్రాంతి ముగ్గులు పోటి విజేతలు

25 శ్రీ హేవళంబి నామ రాశి ఫలాలు

28  జ్ఞాపకాల చినుకులు

29 మన  తెలుగు వారి వంట



**ప్రార్థన**

**సుముఖశ్చై కదంతశ్చ కపిలో గజకర్ణక ః**

**అంబొదరశ్చ వికటో విఘ్నరాజో గణాధిపః**

**ధూమకేతు ర్గణాధ్యక్షః ఫాలచంద్రో గజాననః**

**వక్రతుండ శ్శూర్పకర్ణో, హేరంబః స్కంద పూర్వజ ః**

**గణానాంత్వ గణపతిగ్ం హవామహే, కవిం కవీనా ముపమశ్రవస్తమమ్**

**జ్యేష్టరాజం బ్రహ్మాణాం బ్రహ్మాణస్పత ఆనశ్శృణ్వన్నూతిభిస్సీద  సాదనమ్॥**



తెలుగు బంధువులందరికి హేవళంబి నామ నూతన సంవత్సర ఉగాది శుభాకాంక్షలు. ఈ నూతన సంవత్సరములో మనందరికి సకల సంపదలు. ఆరోగ్యాలు ఇవ్వాలని ఆ భగవంతుడిని హృదయపూర్వకంగా కోరుకొంటున్నాను. వాషింగ్టన్ తెలుగు సమితి స్వచ్ఛంద సంస్థ స్థాపించి ఇప్పటికి 15 సంవత్సరాలు అయినవి. సియాటిల్లోని తెలుగు వారి కోసం ఆ తర్వాత తరాలకి తెలుగు సంప్రదాయాన్ని పరిచయం చేయుటానికి ఈ సంస్థ స్థాపించబడినది. ఇప్పటి వరకు 14 కార్యవర్గాల నిరంతర కృషి వలన మన సంస్థ అగ్రస్థానంలో నిలబడింది. అందుకు సహాయ సహకారాలందించిన ఎందరో మహాను భావులు అందరికి వందనాలు. అలాంటి ఉత్తమ స్వచ్ఛంద సంస్థ కార్యవర్గంలో అధ్యక్షుడిగా మీకు సేవ చేసే భాగ్య కలిగినందుకు చాలా సంతోషముగా ఉంది. తెలుగు భాష సంప్రదాయములను భావితరాలకు అందించే ప్రయనంలో భాగముగా తెలుగు పండుగులని వేడుకగా జరుపుకోవటం, వన భోజనాలు (కాంపింగ్) వంటి కార్యక్రమాలను ఘనంగా నిర్వర్తించటము మన సంస్థ ఆనవాయితీగా వస్తూంది. అదే సంప్రదాయంలో భాగముగా ప్రతి సంవత్సరము తెలుగు వాణి పుస్తకము ప్రచురించటము కూడ జరుగుతుంది. ఈ కార్యక్రమాలన్నీ జయ ప్రదమై వాట్స్ ఘన విజయాలుగా మారుతున్నాయంటే ఎందరో కార్యకర్తల నిస్వార్థ సేవ అందుకు కారనము. సంస్థలో శాశ్వత మరియు సంవత్సరిక సభ్యత్వాలు ఏటేటా గణణీయంగా పెరుగుతుండటవే అందుకు నిదర్శనము. సియాటిల్ నగర పరిసర ప్రాంతములో నివసించే తెలుగు వాళ్ల వాళ్ల కళలను ప్రదర్శించే వేదికగా మన సంస్థను ఎన్ను కోవటము మన వాట్స్‌కు ఎంతో గర్వకారణము.

ఇక అదే విజయ పథంలో నడుసస్తూ ... మాతృదేవోభవ పితృ దేవోభవ! ఆచార్యదేవో భవ! అనే వాక్యాలతో మంచి నడవడిని తెలుగు పిల్లలకు నేర్పాలని నడుము కట్టారు మన తెలుగు బడి కార్యకర్తలు ... వారి నిర్వరామ కృషికి నా శతకోటి వందనాలు.

అలాగే అతిథి దేవోభవ । అనేది తెలుగు నాడికి, స్పందినస్తూ ... సియాటిల్‌కు విచ్చేసిన ఎందరో తెలుగు ప్రముఖులను భాషాకోవిదులను మరియు నిష్ణాతులను మనందరి తరపున ఎంతో గౌరవముగా సత్కరిస్తూ వస్తున్నారు, ఏటేటా మన వాట్స్ సంచాలక మండలి సభ్యులు .... వారందరికి నా హృదయక పూర్వక ధన్యవాదాలు .

ఇక నా విషయానికోస్తే ''చీకటి చీకటి అని చింతిసస్తూ కూర్చోవటం కంటే ఒక చిరుదీపం వెలుగిదాము!'' అన్న ఆశయ బాటలో మొదలు పెట్టను నా వాట్స్ ప్రస్థానము కార్యవర్గంలో విభిన్న పదవుల ద్వారా ఈ సంస్థ కు తద్వారా మీ అందరికి నా సేవలను అందిస్తూ వచ్చాను. నేటికి వాట్స్ అధక్షుడిగా మీ ముందు నిలుచున్నాను...మన సియాటిల్ తెలుగు సభ్యులందరికి మరెన్నో విశిష్ట సేవలందించాలన్నది నా భాద్యతగా భావిస్తున్నాను. అంతటి గౌరవము నాకు దక్కటం నా అదృము.

చివరిగా .... ఈ సంస్థ ద్వారా చేసే కార్యక్రమాలను విచ్చేసి ప్రోత్సహిస్తున్న మీ అందరికి, సభ్యత్వం ద్వారా ప్రోత్సహిస్తున్న వాట్స్ సభ్యులకి వెన్నంటి ఉండి నడిపిస్తున్న వ్యాపార సంస్థల అధినేతలందరికి సద ఋణ పడి ఉంటాము.

మన వాట్స్ ఇలాంటి మరెన్నో ప్రోత్సాహక కార్యక్రమాలు మునుముందు చెయ్యాలని ... సియాటిల్ చరిత్రలో వాట్స్ పేరు సువర్ణాక్షరాలతో లిఖించబడాలని అందుకు అవసరమైన కృషి చేయటానికి వెనకాడని మన తెలుగు బందువులందరిని అ భగవతుడు ఆయురారోగ్య ఐశ్వర్యాలతో దివించాలని కోరుకుంటూ ...

మీ రాంకొట్టి
అధ్యక్షుడు



ప్రియమైన వాషింగ్టన్ తెలుగు బంధువులు అందరికీ హేవళంబి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు. ఈ కొత్త సంవత్సరం మీకు సకల శుభాలు కలుగజేయాలని, మీ జీవితం ఉగాది పచ్చడి లో ని షడ్రుచుల వల్లే ఉత్తేజకరంగా సాగిపోవాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను. సియాటిల్ పరిసర ప్రాంత తెలుగు బంధువులందరితో మమేకమై మనసాంస్కృతీ సాంప్రదాయాలను వారి ముంగిట్లోకి తెచ్చి పండుగలు పబ్బాలు ఒక కుటుంబంలాగా జరుపు కోవటానికి ఏర్పడిన సంస్థ వాషింగ్టన్ తెలుగు సమితి. అలాంటి సంస్థలో ఈసంవత్సరం ఉపాధ్యక్షురాలిగా అవకాశం రావటం అదృష్టంగా భావిస్తున్నాను.

సియాటిల్ పరిసర ప్రాంతాల్లో గణనీయంగా పెరిగిన తెలుగు వారి కోసం వాట్స్ సంస్థ ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తుంది. ఈ సంవత్సరారంభంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు ఎంతో కన్ను ల పండుగగా జరిగాయి. దానికి ముఖ్యకారణం ఎలాంటి లాభాపేక్ష లేకుండా కష్ట పడ్డ మా కార్యకర్తలు, తమప్రతిభ తో జనులని అలరించిన పిల్లలు, పెద్దలు అంటే అతిశయోక్తికాదు. వారందరికీ పేరు పేరునా మా కృతజ్ఞతలు. ఇక ముందు కూడా ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయటానికి మా శాయశక్తులా ప్రయత్నిస్తాము.

పండుగలూపబ్బాలే కాకుండా కష్టాల్లో ఉన్న తెలుగు వారికి వేమున్నా మంటూ సాయంచేయటంలో నూ వాట్స్ ఎప్ప డూ ముందుంటుంది. అలాంటి సంస్థ కార్యవర్గంలో ఉన్నందుకు నేను ఎంతో గర్వపడుతున్నాను. అమెరికాలో పుట్టి పెరుగుతన్న మన పిల్లలకి మన మాతృభాషనేర్పే ఉద్ధేశ్యంతో వాట్స్ సంస్థ ఆధ్వర్యంలో నడుపబడుతున్న తెలుగు బ డిలో ముఖ్యకార్యకర్తగా విధులు నిర్వహించటం నాకు అత్యంత సంతృప్తినిచ్చే వ్యాపకం. దీనితో పాటు HOPELINK అనే స్వచ్ఛంద సంస్థలో కూడా వాలంటీరుగా చేస్తూ ఉంటాను. అలాగే నాకుటుంబంతో, స్నేహితులతో సమయంగడ పడం, సినిమాలుచూడటం, సమయం దొరికినప్పడల్లా ప్రయాణాలు చేయడం ఇష్టపడుతుంటాను. నాకు ఈ అవకా శం కల్పించిన మీ అందరికీ మా అందరితరుపున మరొక్క సారి ఉగాది శుభాకాంక్షలు.

అనురాధ గోపాళం

ఉపాధ్యక్షురాలు



## రామ్ పాలురి, కార్యదర్శి

అందరికి నమస్కారం, నా పేరు రామ్ పాలూరి. ముందుగా అందరికి ఉగాది శుభాకాంక్షలు. నేను సీయటెల్ మార్గంలో తెలుగు వారికీ సుపరిచితమంయినా వాషింగ్టన్ తెలుగు సమితి 2017 సంవత్సరానికి సహాయ కార్యదర్శిగా సేవలందిస్తున్నాను. గతంలో NATS సంస్థకి ముఖ్య సభ్యుడిగా వ్యవహరించిన నాకు మన దేశమయిన భారత దేశంలో కూడా APNRT ద్వారా సేవ కార్యక్రమాలు చేసి మన జన్మభూమి ఋణం కొంచం తీర్చుకోటం నాకు సంతోషాన్నిచ్చే విషయం. పలు సంవత్సరాలు IT రంగంలో పని చేసిన అనుభవంతో మన సీయటెల్ నగరంలో తెలుగు వారికీ అవసరమయిన సలహాలు సహకారాలు అందించటం కూడా నాకు తృప్తినిస్తుంది. జై హింద్



## అనిల్ రెడ్డి వనాల, కోశాధికారి

వాషింగ్టన్ తెలుగు బంధువులు అందరికీ హేవళంబి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు ! వాషింగ్టన్ రాష్టంలోని అతిపెద్ద తెలుగు సంస్థ అయిన వాషింగ్టన్ తెలుగు సమితి కార్యవర్గంకి నేను కొన్ని సంవత్సరాలు స్వచ్ఛంద సేవ చేసి మూడు సంవత్సరాల నుండి బోర్డ్ మెంబర్‌గా ఉండడం అదృష్టనీయం. ఈ సంవత్సరం కోశాధికారిగా ఉంటూ తెలుగు బడిలో వాలంటీరుగా చేస్తునాను. సియాటిల్ లో గణనీయంగా పెరిగిన తెలుగ వారి కోసం వాట్స్ ఇక ముఉ కూడా అందరినీ అలరించే రీతిన ఎన్నో కార్యక్రమాలు చేవడుతుందని ఆశిస్తున్నాను.



## షకీల్ బాషా, సాంస్కృతిక కార్యదర్శి

వాషింగ్టన్ రాష్టంలోని తెలుగు సంస్థ అయిన వాషింగ్టన్ తెలుగు సమితి కార్యవర్గంలో సభ్యుడు అయిన నేను మన తెలుగు సభ్యులు అందరికి ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. వివిధ సంస్థలో సేవచేయడం నా అభిరుచి. ఈ అభిరుచితో నేను వాషింగ్టన్ తెలుగు సమితిలో 2011 సంవత్సరం నుంచి వాలంటీర్‌గా చేస్తున్నాను. వాట్స్ ద్వారా సియాటిల్ తెలుగు వారికి సేవచేసే భాగ్యం కలగడం నా అదృష్టంగా భావిన్తున్నాను వాట్స్ తో పాటు నేను క్రై (...) అనే సంస్థలో కూడా కార్యకర్తగా చేసన్తూ ఉంటాను. వాట్స్ ద్వారా మంచి సాంస్కృతిక కార్యక్రమములు అందించే అవకాశం కలగటం ఆనందంగా ఉంది.



## కళ్యాణరామ్ కాకి, సాహిత్య కార్యదర్శి

అందరికి నమస్కారం. ఆయ్ మాది గోదరఅండీ ... అరె ఎమన్న గెట్లున్నవె ... యెందీ అమెరికా పొతున్నవటనె ...అంటు అన్ని యసలలో పలకరించె చుటలు, స్నెహితులు అందరిని వొదిలి 2011 లొ అమెరిక తరలిన మకు అలంటి అనుబంధలను మళ్ళి రుచి చుపించి , అమ్మ.. నన్న..మమ్మ ..తాత అనె మన తెయ్యని పిలిపులు దురమవ్వకుండ ఉందెందుకు ... తెలుగు బడి నడిపిస్తు... సంక్రాంతి .. ఉగది...లంటి మన తెలుగు పండుగల మర్చిపొకుండ సంస్కతిక కర్యక్రమలు జరిపిస్తున్న అక్కడ లెని లొటు తీర్చింది వట్స. ఈలంటి సంస్థ కి మన తెలుగు వరికి ఎంతొ కొంత తిరిగి ఇవ్వలి అనె చిన్న ప్రయత్నం లొ భగంగ ఈ సంవత్సరం సాహిత్య కర్యదర్సి బద్యతలు నిర్వహిస్తున్నను. ఈ అవకసన్ని ఇఛిన తెలుగు వరందరికి మరల ఒక సరి శుభాకాంక్షలు!



## శ్రీనివాస్ అబ్బూరి, వెబ్‌మాష్టర్

ఆంధ్ర నుంచి అమెరికా వచ్చి కలలను సాకారం చేసుకునే ప్రయత్నం తొ వుద్యోగం సంతూషాన్ని ఇచ్చింది కాని సంత్రుప్తి కాదు. అప్పుడు ఎదురయింది "వాట్స్"((W ) వాత్సల్య పూరిత (A)అధిరె ఆంధ్రుల (T)తేత తెలుగు (S)సహాయ సహకారల సంస్క్రుతి) నా మనసుకి నచ్చినది. అందుకే నన్ను ఇక్కడ వెబ్ మాస్టార్ ని చేసింది.

వె - వెయిమందిలో

భ్ - భెష్

మా "స్టార్" అనిపించుకొవలని నా ఆకాంక్ష

**హేవిళంబి నామ ఉగాది** -శ్రీమాత్రే నమః సూర్యకిరణ్ మల్లాది

అందరికి ముందుగా హేవిళంబి నామ సంవత్సర శుభాకాంక్షలు, ఉగాది లేక యుగాది అనగా ఆ పేరు సూచించున ట్లు ఒక కొత్త యుగమునకు నాంది. ఈ పదము మనకు ద్వాపరము నుండి కలియుగమునకు మారే సంక్రమణ సమ యములో వ్యాసుల వారి ద్వారా ప్రతి పాదింపబడినట్లు మనకు శాస్త్ర ప్రమాణం. యుగాది అనడం కన్నా, ఉగాది అన డమే సరైన విధానము అని పూర్వీకుల మాట. ''ఉగ'' అనగా నక్షత్ర గమనం. ఒక్క సారి ఈ రోజునే మనం ఎందుకు ఉగాదిగా చేసుకుంటామో అర్థం చేసుకుందాము. చాంద్రమానము ననుసరించి చంద్రుని యొక్క ఒక పూర్తి ద్వాదశ రాశి పరిభ్రమణం పూర్తి అయ్యి మేషరాశిలోకి వచ్చే వేళ కాబట్టి ఇది మనకు ఉగాదిగా ప్రమాణం, అదే విధముగా సౌర మానమును అనుసరించి సూర్యుని యొక్క పరి భ్రమణం పూర్తి అయిన నాడు అనగా ఏప్రియల్ నెల 14 లేక 15వ తారీఖులలో తమిళులకు ఉగాది వస్తుంది అని అర్థం చేసుకోవచ్చును.

దీనికి మరొక ప్రమాణం మనకు తెలుగు చరిత్ర చెపుతున్నది. అదేమిటంటే ఏక చత్రాధిపత్యముగా భారత మహీతలాన్ని పరిపాలించి తన సార్వభౌమత్వాన్ని చాటిచెప్పి పట్టాభిషిక్తుడైన శాలివాహనుని ఆదేశం మేరకు ఈ రోజుని ఉగాది అంటారు అన్నది మరొకప్రమాణం. అయితే దీనికి నిర్దేశించబడిన ప్రమాణాల కన్నా మనకు ఆది నుండి వస్తున్న ప్రమాణమే ముఖ్యము కాబట్టి ఉగాదికి చంద్ర పరిభ్రమణానికి ఒక లెక్కని పెద్దలు చూపించడం జరిగింది.

''చైత్రమాసి జగద్బహ్మా ససర్జ ప్రథమే అహని, వత్సరాదౌ వసంతాదౌ రసరాద్యే తధై వచ''

అనగా బ్రహ్మ కల్పం ఆరంభమయే మొదటి యుగాది అంటే మొదటి సంవత్సరం (ప్రభవ) లో మొదటి ఋతువు వసంత ఋతువులో మొదటి మాసం (చైత్ర మాసం) లో మొదటి తిథి అయిన పాడ్యమి నాడు, మొదటి రోజైన ఆదివా రం నాడు యావత్తు సృష్టిని ప్రభవింపజేసాడని అర్థం. అందుకే మొదటి సంవత్సరానికి ''ప్రభవ'' అని పేరు. చివరి అరవైయ్యొవ సంవత్సరం పేరు ''క్షయ'' అనగా నాశనం అని అర్థం. కల్పాంతంలో సృష్టి నాశనమయ్యేది కూడా ''క్షయ'' సంవత్సరంలోనే .

ఉగాది నాడు మత్స్యావతారము జరిగినదని మనకు ప్రమాణము. ఈ రోజే బ్రహ్మ సృష్టి జరిగిందని కూడా మనకు పూర్వీకులు తెలిపినారు. ఈ ఉగాది ప్రారంభానికి భౌగోళిక సానుకూల మార్పులకి ఒక అవినాభావ సంబంధం ఉన్నది ఆరు ఋతువులు పూర్తి కాబడి మరల చైత్ర మాసముతో వసంత ఋతువునకు స్వాగతం పలికే ఒక శుభ సమయం. మనకు పురాణములు ఈ వసంత మాసము. ఆశ్వయూజ మాసములు యమ దంష్ట కాలములుగా మనకు తెలియ చేయబడుతున్నాయి. ఆ మాసములలో ఆరోగ్యం కోసం మనం తీసుకోవలసిన జాగ్రత్తలు కూడా మనకు ఆహారములో పొందు పరచిన మహనీయులు మన పూర్వీకులు.

ఉత్తరాయణ పుణ్యకాలములో ఈ రోజుకి ఒక విశిష్టత ఉన్నది. వసంత కాల ఆగమనంతో ఈ ఋతువు నందు తొలి మామిడి పూతలు, వేప చిగురులు, కోకిల గానములు పచ్చని అప్పడే మొలక వేసే పైర్లు అటు చలి ఇటు వేడి కల గలిసే ప్రాకృతిక రమణీయత ఈ కాలముయొక్క మహత్యం. ఆరు రుచులు, ఆరు ఋతువులు, ఆరు అంతర్లీన శత్రు వులు అరవై సంవత్సరాలు ఇవన్నీ మన జీవన ప్రయాణంలో మనతో కలిసి మెదిలేవి. అరవై సంవత్సరాల ప్రయాణంలో

మనిషి లౌకికంగా, పారమార్థికముగా సాధించే ఉన్నతికి వేదిక, సాక్ష్యం ఒక్కొక్క సంవత్సరం. ఆరవై సంవత్సరాల పరిభ్రమణం మనిషికి పునర్జన్మ సదృశం.

పైన చెప్పకున్నట్టు ఈ కాలంలో వచ్చే ఋతు మార్పు బహు ప్రమాదకరం, వాటి నుండి మనల్ని మనం రక్షించుకు నేందుకు ఈ మాసములో ఆరోగ్యం పటిష్టంగా ఉంచుకునేందుకు మనకు ఉగాది వచ్చడిని మన పూర్వీకులు అందిం చడం జరిగింది. ఆరు రుచుల మేళవింపు మనలో ఒక రోగ నిరోధక శక్తిని పెంచుతుంది మన జీవిన విధానంలో, ఈ ప్రయాణంలో వేప యొక్క పాత్ర బహు విశిష్టమైనది. ఎలాంటి రోగమునకైన వేప యందు ఔషధము ఉండడం ఆ వేప ను మనం అమమ్మ వారి స్వరూపముగా చూడడంలోని ఆంతర్యం ఈ విధముగా మనకు అర్థం అవుతున్నాయి.

ఈ రోజున ఒక మంచి పని చేస్తే మనకు సంవత్సరమంతా మంచి పనులు చేసే యోగ్యత వస్తుందని నానుడి. ఈ రోజునాడే శ్రీరాములు వారు, విక్రమాదిత్యుడు సైతము పట్టాభిషిక్తులైనారని మనకు శాస్త్రం. అదే విధముగా ఈ మాస ములోనే మనకు అత్యంత పుణ్యప్రదమైన శ్రీరామ నవమి కూడా వస్తుంది.

ఈ రోజున చేసే విశిష్టమైన కార్యక్రమములో ఒకటి పంచాంగ శ్రవణం. ఆనాటి కాలంలో పంచాంగములు వ్రాసే పండి తులు అత్యంత నిష్టాగరిష్టులై ప్రజల మేలుకొరకు లాభాపేక్షలేకుండా ఈ విధిని నిర్వర్తించే వారు. ఈ పంచాంగశ్రవ ణం వలన గ్రహ అనుకూలత లభిస్తుంది అని పురాణ వచనం. పంచాంగములైన తిథి, వార, నక్షత్ర, యోగ, కరణము లు ప్రస్తావనలు, గ్రహ సంచారములు, నవనాయక ఫలితములను శ్రవణం చేయడం ద్వారా గంగాస్నాన ఫలం లభిస్తు ంది అన్నధి శాస్త్రం. ఇంటికి మామిడి తోరణములను కట్టి ఇంటి ముందు అందమైన రంగవల్లులతో తీరుగా అలంక రించి, తైలాభ్యంగన స్నానములతో చక్కటి నూతన వస్త్ర ధారణతో, అనుష్టానాధి క్రతువులను సంప్రదాయ పూర్వక ముగా చేసి ఈ ఉగాది పర్వదినమును జరుపుకొనవలెను.


అయితే ఈ సంవత్సరము హేమలంబి లేక హేవిలంబి అనే ప్రశ్న ఉత్పన్నమౌతున్నది. ధర్మ సింధు ఈ సంవత్సరమును హేమలంబి అని నిర్ణయించినప్పటికి, హేవిళంబి అని చెప్పే నిఘంటువులు మనకు తెలుగులో అనేకము ఉన్న కారణ మున ఈ సంవత్సరము హేవిళంబిగానే సంభోధించడం సరి.ప్రతీ ఒక్కరూ ఈ నూతన వత్సరములో ఆనందాది యోగ ములతో సకుటుంబముగా సంతోషముగా అభివృద్ధి పధములో జీవించాలని మనసారా ఆ అమ్మ వారిని కోరుకుంటూ.







Lycamobile
Call the world for less
$23/mo.
Unlimited
Talk and Text to
INDIA
Including Unlimited Nationwide Talk, Text & Data*
+ 1GB at up to 4G LTE
lycamobile.com
1-866-277-3221


Apna Bazar
Fresh Produce • Groceries • Chaat • Movies
BELLEVUE
2245, 148th Ave. NE, Bellevue, WA - 98007.
Phone : 425-644-6887, Fax : 425-484-7000
Email : apnabazarbellevue@hotmail.com
BOTHELL
20710, Bothell Everett Highway, Bothell, WA - 98012.
Phone : 425-485-9900, Fax : 425-488-6200
Email : apnabazarbothell@live.com
SAMMAMISH
Sammamish Highlands 516, 228th Ave NE & 8th Street NE
Sammamish WA - 98074 (Near Safeway)
Phone : 425-868-0900 Email : apnabazarsammamish@hotmail.com

# మా తెలుగు బడి చిన్నారులు

## ఉజ్వల్ గరిణె.



నా పేరు ఉజ్వల్. నాకు తెనాలి రామ అంటే ఇష్టం! అతని లాగా నేను కూడా గొప్ప వాడిని అవ్వాలి. నాకు అతనితో ఇష్టమైన విషయాలు అతను చాలా తెలివితేటలు కలవాడు, చాలా గొప్పవాడు, ఎలాంటి చిక్కు ప్రశ్నను అయినా సాధిస్తాడు, చాలా ఓపికతో, సమయస్ఫూర్తి ఉంటాడు. రాజుకి ప్రజలకి అతనంటే, గౌరవం. నేను కూడా అలాగే అవ్వాలి. అందరు నన్ను మెచ్చుకోవాలి. మా అమ్మ నాన్న నా గురించి గర్వపడాలి.

## నేను రిత్విక్



నా పేరు ''రిత్విక్'', నేను మూడవ తరగతి చదువుతున్నాను. నాకు పండుగలంటే ఇష్టం. ఇండియా వెళ్ళిన ప్రతిసారి తిరుపతి వెళతాము. 2016 వేసవి సెలవలకు ఇండియా లో చాలా ప్రదేశాలు చూసాము. అమ్మ మాకు రోజూ తెలుగు కథలు, శ్లోకాలు, పద్యాలు చెప్తుంది. నాకు చాలా చాలా ఇష్టము. నాకు ''వందేమాతరం గేయం'' చక్కగా పాడటం వచ్చు. అందరికి 'ఉగాది' శుభాకాంక్షలు, నాకు ఉగాది పచ్చడి వద్దు.

## రామక్రిష్ణ గారు

రామక్రిష్ణ గారు ఆంధ్రప్రదేశ్ లోని గర్లపాడులో పుట్టాడు వారి నాన్న గారు చిన్న తనంలోనే చని పోయారు. రామక్రిష్ణ గారు వారి మామగారి ఊరిలో పెరిగారు అందుకే వారి పేరు తెనాలి. వాల అమ్మకి ఆయన్ని బడికి పంపించాలని కోరిక. వారు తక్కువ కులం వారు. కాబట్టి బడికి వెళ్ళలేక పోయారు. రామక్రిష్ణ గారు దాని వల్ల బాధ పడలేదు. ఆయన పట్టింపు లేకుండా తయారయ్యారు. రోజంతా అల్లరి పిల్లలతో కాలం గడిపే వారు. ఒక రోజు ఒక ఋషి వచ్చి ఆయన బడికి ఎందుకు వెళ్ళడం లేదని అడిగారు. అయన బడికి వెళ్ళలేలనీ చెప్పారు. ఆయన రామ క్రిష్ణ గారిని గుడికి వెళ్ళి ''జై మహాకాళి జైజై కాళికా మాత'' మంత్రాని కోట్టి సార్లు జపం చేయమన్నారు. రామ క్రిష్ణ గారు గుడికి వెళ్ళి



పదకొండు రోజులు జపం చేసారు అపుడు కాళికా దేవి ప్రత్యక్షమై రాజు క్రిష్ణ దేవరాయులు గారి ఆస్థానంలో విధూషకుడిగా చేరమన్నారు. ఆయన ఆస్థానంలో విధూష కుడిగాచేరి చాలా ప్రసిద్ధి చెందారు.




## అబ్బూరి హర్షిత్ సాయి



నా పేరు అబ్బూరి హర్షిత్ సాయి, నేను బేర్ క్రీక్ స్కూల్ లో సెకండ్ గ్రేడ్ చదువుతున్నాను. నా చెల్లి వైష్ణవి సాయి, నాన్న శ్రీనివాస్ మరియు అమ్మ లక్ష్మీ. ఇది నా ఫామిలీ. నాకు చెల్లి తో ఆడకోవటం అంటే ఇష్టం, నేను చెల్లి ప్రతి ఆదివారం ఇండియాలో వున్న తాతయ్యలు, అమ్మమ్మ, నాన్నమ్మ లకు ఫోన్ చేసి తెలుగు లోనే మాట్లాడుతాము. వేము పోయి న సారి ఇండియా వెళ్లినప్పడు తిరుపతి వెంకటేశ్వర స్వామి గుడికి వెళ్లి వచ్చాము మరియు "హైలాండ్" అనే వాటర్ పార్కులో చెల్లితో బాగా ఆడుకున్నాను. తెలుగు బాగా నేర్చుకోవాలి అని నేను ఈ సంవత్సరం నుండి తెలుగు క్లాస్ లకి వెళుతున్నాను. అందరికి ఉగాది శుభాకాంక్షలు.

## జార్జ్ వాషింగ్టన్ - వివేక్





అందరికీ నమస్కారం నా పేరు వివేక్, నేను 8వ తరగతి చదువుతున్నాను. మీ అందరికీ ఉగాది శుభాకాంక్షలు. నాకు బాగా ఇష్టమైన వ్యక్తి జార్జ్ వాషింగ్టన్. ఎందుకంటే అతను యునైటెడ్ స్టేట్స్ ఆర్మీ ని ట్రైన్ చేసి బ్రిటిష్ ఆర్మీ ని ఓడించి యు.ఎస్. కి స్వాతంత్ర్యం తెచ్చాడు. అతని లీడర్షిప్ నాకు బాగా నచ్చంది. ఆయన ఎప్పడూ ఓటమిని అంగీకరించకుండా పోరాటం చేస్తూనే ఉన్నాడు. అలా కష్టపడబట్టి యు.ఎస్. కి మొదటి ప్రెసిడెంట్ అయ్యాడు. రాజ్యాంగం రాయటంలో కూడా అతని పాత్ర ఎంతగానో ఉంది. ప్రెసిడెంట్ గా ఉన్నప్పడు ఎన్నో సంస్కరణలు తెచ్చాడు. అందుకే అయనని యునైటెడ్ స్టేట్స్‌కి "జాతిపిత" అని అంటారు కష్టపడితే అనుకున్నది ఎంత పెద్ద టాస్క్ అయినా సరే సాధించవచ్చు అని నిరూపించాడు. అందుకే నాకు జార్జ్‌వాషింగ్ట న్ అంటే ఇష్టం.

## నేను రితిక




నా పేరు ''రితిక''. నేను ఎడవ తరగతి చుదువుతున్నాను. అమ్మనాన్న, తమ్ముడు మరియు చెల్లి, ఇది మా కుటుంబము.  నాకు నాట్యము, సంగీతము అంటే చాలా ఇష్టము, సాంప్రదాయ దుస్తులు,  ధరించటం,  గోరింటాకు, పెట్టు కోవటం, అమ్మ చెప్పే  కథలు,  చేసే వంటలు ఇష్టం.  నాకు సెలవులలో ఇండియా వెళ్ళి అమ్మమ్మ, నానమ్మ మరియు బంధువులందరి తో గడపడం సరదా. నేను కూచిపూడి, చిత్రలేఖనం నేర్చ కుంటున్నాను. నేను తెలుగు పాటలు పాడగలను.   అమ్మ, నాన్న తో తెలుగు లోనే మాట్లాడతాను. అందరికి 'ఉగాది' శుభాకాంక్షలు.











గాంధి
గున్న మామిడి కొప్పుకి వచ్చింది
గండు కోయిల గొంతుక విప్పింది.
వేప కొమ్మకి పూత పూసింది
చింత చెట్టు చిగురులు వేసింది
మిరప కాయ మిరమిర ఆడింది
తీయని బెల్లం తోడుగా తెచ్చింది
ఊరించే ఉప్పు ఉపాయంగా తోడైంది
నిరీక్షించే నూతన సంవత్సరం ఉగాది లా వచ్చింది.
- అపర్ణా గాంధీ



Don't compromise on service and experience.
You can have both for
ONLY 1% LISTING FEE
Roopa Kannasani,
5 Star Zillow Agent
My rebates make home selling process little less expensive.
Contact Roopa: (425) 499-8894
roopai@outlook.com
kw EASTSIDE


ROBOT ROUNDABOUT
We provide the most unique birthday party experience around!
Join the summer fun at Robot Roundabout with our week long summer camps!
Mon - Fri: 8:00am - 4:00pm Extended hours available from 4:00pm - 6:00pm
Underwater Robots - Combat Robots
Scratch Programing - Introduction to Robotics
LOCATION
11821 124th AVE NE
Kirkland, WA 98032
EMAIL
info@robotroundabout.com
CALL or CLICK
(425)820-9992
robotroundabout.com
seaperch
TEACH BUILD BECOME
Best New Camp 2016

# సుత్తి భాగోతం

**ఈ సుత్తి అనే పదం కలియుగం నాటిది కాదమ్మా ! త్రేతాయుగం నాటిది. అరణ్యవాసానికి వెళ్ళిపోయిన శ్రీరామ చంద్రుని వెతుక్కుంటూ భరతుడు కూడా అడవిలోకి వెళ్ళాడు. అక్కడ శ్రీరామ చంద్రుల వారిని కలుసుకుని ''అన్నయ్యా! వెనక్కి తిరిగి వచ్చేసి రాజ్యం ఏలుకో అవకా'' అన్నాడు.**

**ఆమాట విన్న శ్రీ రామ చంద్రుడు ''తమ్ముడా భరతా! పితృవాక్య పరిపాలనా దక్షుడైన ఒక పుత్రుడుగా, సత్య శీలత గల ఒక వ్యక్తిగా, ఆడిన మాట తప్పని ఒక మనిషిగా, జాతికి నీతి నేర్పవలసిన భాధ్యత గల ఓపురాణ పురుషుడు గా, ప్రజల శ్రేయస్సు వాంఛించే ఒక రాజ కుమారుడిగా, నాన్న గారి మాట జవదాటలేను తమ్ముడూ. రాజ్యానికి రాను రాలేను'' అన్నాడు.**

**ఆ వార్త వాదానికి శోషవచ్చి పడిపోయిన భరతుడు కాసేపటికి తేరుకుని ''అన్నయ్యా ! నేను రాను అని ఒక్క మాట చెపుతే చాలదా ? ఇంత సుత్తి ఎందుకూ?''. అన్నాడు ఆవిధంగా భరతుడు నోటిలోనుంచి రాలిన ''సుత్తి'' భారత దేశంలో ''సుత్తి'' అనే పదం వాడుకలోకి వచ్చింది అనమాట. పోతే ఈ సుత్తిలో చాల రకాలున్నాయి.**

**ఒకడు గడియారం గంట కొట్టినట్లు ఠంగు, ఠంగు మంటూ వేస్తాడు. దీన్ని ఇనుప ''సుత్తి'' అంటారు. అంటే (ఐరన్ హేమరింగ్) అన్నమాట. ఇంకోడు ఎదుటోడికి సుత్తేస్తున్నట్లు తెలియ కుండా మెత్తగా వేస్తాడు. దానిని రబ్బరు సుత్తి అంటారు. (రబ్బర్ హేమరింగ్) అన్నమాట. ఇంకోడు ప్రజలందరికీ కలిపి సామూహికంగా సుత్తేస్తాడు. దీన్ని సామూహిక సుత్తి అంటారు. అంటే మాస్ హేమరింగ్ అన్నమాట. పోతే ఇంకోటైపు. మీ నాన్న గారే నాకు సుత్తేద్దామని వచ్చారనుకో, నేనే ఎదురు తిరిగి మీనాన్న గారికి సుత్తేశాననుకో ఉట్టినే అను కుందాం ఇది జరిగే పని కాదనుకో. దీన్ని ఎదురు సుత్తి అంటారు. అంటే రివర్స్ హేమరింగ్ అనమాట. ఇలా చెప్ప కుంటూపోతే నాది సుదీర్ఘ సుత్తి అవుతుంద మ్మా. అంటే ప్రోలాంగ్డ్ హేమరింగ్ అన్నమాట. వెళ్ళమ్మా వెళ్ళు, వెళ్ళి నీ పని చూసుకో పో!**

(చమత్కారం కోసం మాత్రమే)








# Veena Goli

**Real Estate Agent**

Capture Realty
2275 116th Ave NE Suite 300 Bellevue, WA 98004
Bus: 855-7CAPTURE
Cell: 425 647 7968
Fax:425 947 8920
e-mail: realestatewithveena@outlook.com
www.facebook.com/realestatewithveena

I am **here to help** with your Realestate needs

Residential
Commercial

New Construction
Residential

Foreclosures
Investments



# Bharti Kamran

**Financial Services Professional Agent**

New York Life Insurance Company
10885 NE 4th Street, suite 1400 Bellevue, WA 98004
Bus. 425-462-4800
Fax. 425-462-4816
Cell: 206-310-8102
e-mail: bkamran@ft.newyorklife.com

Retirement Planning
College Funding
Mortgage Protection

Life Insurance
IRA Funding, SEP's,
401(k), Pensions
Estate Conservation
Business Planning

Buy-Sell Agreements
Disability Income
Insurance
Fixed Immediate &
Deferred Annuities.

## వాట్స్ తెలుగు బడి





దేశ భాషలందు తెలుగు లెస్స



Registration are OPEN





If you are passionate about teaching Telugu to the kids,
Please contact us at **board@watsweb.org**, **literary@watsweb.org**

''అ''మ్మ పెట్టిన గోరుముద్దలతో
''ఆ''నందంగా బడి కెళ్తారు
''ఇ''క్కడ అక్కడ
''ఈ''లలు వేస్తూ
''ఉ''రకలు వేస్తూ
''ఊ''యల ఉడతల కథలే వింటూ
''ఋ''ణమో వణమో ఏమీ తెలియక
''ౠ''అని దీర్ఘం తీస్తూ
''ఎ''రుపు నలుపు పసుపు తెలుపు
అంటూ
''ఏ''డు రంగుల సీతాకోకచిలుకల్లా గా
''ఐ'' దుగురో ఆరుగురో స్నేహితులతో కలిసి
''ఒ''ప్పుల కుప్ప ఆటలు ఆడి
''ఓ''డల ఒంటెల కథలే వింటూ
''ఔ''రా అనిపించే ఆశ్చర్యాలతో
''అం''దరు ఎంతో సంతోషించి
''అః'' అంటూ మురిసిపోతారు
''క''లము కావాలని మారాం చేస్తే
''ఖ''ర్జూరపు పండు నాన్నేఇస్తే
''గ''బగబా తిని
''ఘ''ణ ఘణగంటలు గుండెల్లో మోగగా
''ఙ్ఞా''పకాలే అల్లేసుకుంటారు.
''చ''క చక బడికి వెళ్లి
''ఛ''లో అంటూ క్లాసుకి చేరుకొని
''జ''తగా అందరు కూడి
''ఝ''మ్మని ఎవరి సీట్లలో వాళ్లు కూర్చొని
''ఞ'' ఇని మాస్టారు చెప్పింది రాస్తారు..
''ట''క్కరి పిల్లలందరు
''ఠ'' ఠీమని శబ్దం చేస్తే
''డ''ప్పుల మోతల్లె ఆ శబ్దానికి
''ఢ'' మాల్ అని బెత్తంతో సారు వాయిస్తారు.
''ణ'' ణణణణ అని ఇంటి గంట మోగం గా
''త''లుపు తోసుకుని
''థ''పా థపామని
''ద''బ్బున పిలల్లందరు
''ధ''న ధన చప్పుడు చేస్తూ
''న''డచుకుంటూ కొందరు బయటికి వస్తే
''ప''రుగులతో కొందరు
''ఫ''స్టునేనంటే నేనని
''బ''యటకు వెళ్లి
''భ''లే భలే
''మ''నమంచి బడియని కొందరు
''యా'' హూ అంటూ కొందరు
''ర''యిలు ఇంజనంత హుషారుగా
''ల'' యబద్ధంగా జతగా
''వ''డివడిగా బయటకు వచ్చి
''శ''బ్దాలు పెద్ద పెద్దగా చేస్తూ
''ష''రతులు వేసుకుంటూ ముందు
ఇంటికి నువ్వానేనా అని
''స''రదాగా గంతులు వేస్తూ వెళుతూ
''హో''య్ అని చెప్పుకున్న మనసు
లు బాయ్ చెప్పుకుని
గ''ళ '' మెత్తి ఈరోజుకు ఇకసెలవు
అని
ల''క్ష''ణంగా
''ఱ''య్యిన అందరు ఇంటికి చేరి
పోతారు!!







## మాకు సహకరిస్తున్న తెలుగు బడి కార్యకర్తలకు మా వందనాలు:

1. అను గోపాళం
2. కళ్యాణ్ రామ్ కాకి
3. రమేశ్ గ్రంధి
4. అను కుంట
5. మోహన్
6. సరస్వతి కాజా (2014-15)
7. అనిల్ పనలా
8. హరి సకుమూరి
9. వరలక్ష్మి అకెళ్ళ
10. రామ్ కొట్టి
11. **శ్రీనివాస్** కందిబండ
12. జ్యోతి ప్రకాశ్ వెంట్రప్రగడ
13. జ్యోస్న వెంట్రప్రగడ
14. అను బాణాల
15. వీణా పెద్దినేని



# పద వినోదం - సింగరాజు నటరాజ శర్మ

| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | 2 | | 3 | | 4 | 5 | | | 6 | |
| | | 7 | 8 | | | | | | 9 | | |
| 10 | | | 11 | | | 12 | | | | | |
| | | 13 | | | 14 | | | | 15 | | 16 |
| | 17 | | | 18 | | | | 19 | | 20 | |
| 21 | | 22 | | | | | 23 | | | | |
| 24 | 25 | | | | | 26 | | | | | 27 |
| 28 | | | 29 | | 30 | | 31 | | | 32 | |
| | 33 | 34 | | | 35 | 36 | | | 37 | | |
| 38 | | 39 | | 40 | | | | 41 | | | 42 |
| 43 | 44 | | | 45 | | | | | 46 | | |
| | | | 47 | | | | | 48 | | | |



**అడ్డం**

**1. ఆనందం (3)**

**4. అంతరించి పోతున్న ఒక పక్షి (3)**

**7. మబ్బులు (4)**

**9. తక్కువ (3)**

**10. కుశ, అటునుంచి (2)**

**11. పద (2)**

**12. పన్నెండు నిలువు కు బహువచనం (3)**

**13. చేతులతో కుప్పగా పోసి ఎత్తుట (2)**

**14. చేతు గుడ్డ (3)**

**17. గుండ్రము (గా తిరుగు) (2)**

**18. పరుగులో సాటి లేనిది (3)**

**19. అధికము, ఎక్కువ (4)**

**22. నక్క (4)**

**24. నల్లనిది, పార్వతి (3)**

**26. వంశ పారం పర్యం (4)**

**28. శ్రేష్ఠము (2)**

**29. వెన్నెల (3)**

**31. చేపలు పట్టేది (2)**

**32. పుష్పించు (2)**

**33. చెదిరిన లోగిలి (3)**

**35. నియమము (3)**

**37. పట్టు కనిపెట్టిన దేశం (2)**

**39. సన్నని తెల్లని వస్త్రం (3)**

**41. వాయసం (2)**

**43. అంగ్లం లో సొగసు (3)**

**45. మోసగత్తె (4)**

**47. మండు, తెలుగు లెగ్ (2)**

**48. ఒకారం ఎలుక (2)**

---

DISCOVER UNIQUE INDIAN CRAFT ARTICLES
We bring our motherland touch to your living room.
Layas Pottery
www.layaspottery.com
https://www.facebook.com/layaspottery
REVATHI NARAYANAN
425 605 6674

**నిలువు :**

**1. సమయము (4)**

**2. పైకెగిరిన మేక (2)**

**3. ధర్మ రాజు తమ్ముడు (3)**

**5. చుట్టాలు (4)**

**6. వెదురు తడికలు, బుట్టలు అమ్మే వారు (3)**

**8. క్యూబ్ (3)**

**12. పన్నెండు అడ్డమే, ఏకవచనం (3)**

**13. వీడి గోల కాదు (4)**

**14. నల్ల చారల దుప్పి (3)**

**15. జంభీరం (2)**

**16. గృహము - వికృతి (2)**

**18. చెదిరిన - ముద్రించియు (4)**

**19. ఎగుడు దిగుడు గా నీరు (4)**

**20. ఆనందం, ఆసక్తి (4)**

**21. చెదిరిన చీకటి (3)**

**23. సంకట స్థితి (4)**

**25. భూమిలో (3)**

**27. ఒరసికొను (2)**

**29. పరిష్వంగము (3)**

**30. గొప్పది (2)**

**32. పూణే నగరం, పూర్వ నామం (2)**

**34. ఆంగ్లంలో కాలేయం (3)**

**36. విలాసవతి (4)**

**37. మిరుమిట్లు గొను (4)**

**38. పైకి లేచిన గ్లాసు (2)**

**40. పాడి .... జంట పదం (3)**

**42. కుహూ, కుహూ (3)**

**44. మాణిక్యాలు జత (2)**

---




# తెలుగు సంవత్సరాలు.. మీరు ఏ సంవత్సరంలో పుట్టారు అంటే .....

( 1867, 1927,1987,): ప్రభవ
(1868,1928,1988): విభవ
(1869,1929,1989): శుక్ల
(1870,1930,1990): ప్రమోదూత
(1871,1931,1991): ప్రజోత్పత్తి
(1872,1932,1992): అంగీరస
(1873,1933,1993)శ్రీముఖ
(1874,1934,1994): భావ
(1875,1935,1995): యువ
(1876,1936,1996): ధాత
(1877,1937,1997): ఈశ్వర
(1878,1938,1998): బహుధాన్య
(1879,1939,1999): ప్రమాది
(1880,1940,2000): విక్రమ
(1881,1941,2001): వృష
(1882,1942,2002): చిత్రభాను
(1883,1943,2003): స్వభాను
(1884,1944,2004): తారణ
(1885,1945,2005): పార్థివ
(1886,1946,2006): వ్యయ

(1887,1947,2007): సర్వజిత్
(1888,1948,2008): సర్వదారి
(1889,1949,2009): విరోది
(1890,1950,2010): వికృతి
(1891,1951,2011): ఖర
(1892,1952,2012): నందన
(1893,1953,2013): విజయ
(1894,1954,2014): జయ
(1895,1955,2015): మన్మద
(1896,1956,2016): దుర్ముఖి
(1897,1957,2017): హేవిళంబి
(1898,1958,2018): విళంబి
(1899,1959,2019): వికారి
(1900,1960,2020): శార్వరి
(1901,1961,2021): ప్లవ
(1902,1962,2022): శుభకృత్
(1903,1963,2023): శోభకృత్
(1904,1964,2024): క్రోది
(1905,1965,2025): విశ్వావసు
(1906,1966,2026): పరాభవ

(1907,1967,2027): ప్లవంగ
(1908,1968,2028): కీలక
(1909,1969,2029): సౌమ్య
(1910,1970,2030): సాదారణ
(1911,1971,2031): విరోదికృత్
(1912,1972,2032): పరీదావి
(1913,1973,2033): ప్రమాది
(1914,1974,2034): ఆనంద
(1915,1975,2035): రాక్షస
(1916,1976,2036): నల
(1917,1977,2037): పింగళ
(1918,1978,2038): కాళయుక్తి
(1919,1979,2039): సిద్దార్థి
(1920,1980,2040): రౌద్రి
(1921,1981,2041): దుర్మతి
(1922,1982,2042): దుందుభి
(1923,1983,2043): రుధిరోద్గారి
(1924,1984,2044): రక్తాక్షి
(1925,1985,2045): క్రోదన
(1926,1986,2046): అక్షయ






# సంక్రాంతి ముగ్గులు పోటి విజేతలు

















# శ్రీ హేవళంబి నామ రాశి ఫలాలు

**మేషరాశి** ఫలితములు (ఆదాయం - 5, వ్యయం - 5 రాజపూజ్యం - 3, అవమానం - 1)




(అశ్విని : 1,2,3,4 పాదములు  భరణి : 1,2,3,4 పాదములు కృత్తిక : 1 పా) - ఈ రాశివారికి భార్య పుత్రులు కుటుంబ సభ్యులు, స్నేహితులతో విరోధము, అధికారులతో ద్వేషము అగ్ని, శత్రు, చోర భయము మొదలగు వ్యతిరేక ఫలముల నిచ్చును. సెప్టెంబరు 12 నుండి గురువు సప్తమరాశి సంచారం వలన చాలా బాగుండును, విజయవంతమైన కాలము.ఆరోగ్యదాయకము. సర్వకార్య విజయము. విద్యార్థులు ఉత్తీర్ణులగుదురు. వివాహము కాని స్త్రీ పురుషులకు వివాహమగును. అరిష్టములు తొలగుటకు ఈశ్వరాభిషేకం, శని వారం శివదర్శనం, చేయవలయును.

**వృషభరాశి** ఫలితములు (ఆదాయం - 14, వ్యయం - 11, రాజపూజ్యం - 6, అవమానం - 1)



(కృత్తిక : 2,3,4 పాదములు, రోహిణీ : 1,2,3,4 పా. మృగశిర : 1, 2 పా) -  ఈ రాశివారికి గురుని కన్యారాశి సంచార కాలము లో 2017 సెప్టెంబరు 12 వరకు సకల సంపదలను, తులారాశి సంచారము 2017 సెప్టెంబరు 12 తరువాత అనారోగ్యము, శతృభయము  క్లేశములను కలిగించును. ఆగష్టు 17 తదుపరి రాహు, కేతు బలము కలదు. విద్యార్థులు శ్రమపడినను ఫలితము దక్కుట కష్టము. గురు దోష నివారణకు సెప్టెంబరు తరువాత శివాభిషేకములు, శివ స్తోత్ర పారాయణలు, శివదర్శనము చేయవలయును.

**మిధునరాశి** ఫలితములు (ఆదాయం - 2 వ్యయం  - 11 రాజపూజ్యం - 2, అవమానం - 4)



మృగశిర : 3,4 పాదములు, ఆరుద్ర : 1,2,3,4 పా. పునర్వసు : 1,2,3 పా  -  సెప్టెంబరు 12 వరకు గురుని అర్ధాష్టమ సంచారం మాతృమూలక క్లేశములు, సుఖలోపం కలుగ జేయును. తదుపరి వత్సరాంతము వరకు సంపదలను, పుత్రమూలక  సుఖం. శని జూన్ 20 నుండి అక్టోబరు 25 వరకు ధనలాభమును, తదుపరి ధైర్యము సౌఖ్యమును తదుపరి ఆగష్టు 17 నుండి సంచారం కలహం ఈ  రాశి వారికి సంవత్సరాది నుండి ఆగష్టు 17 వరకు రాహు, కేతు బలములు కలవు.  మీరు ఎంతటి  కార్యమునైనను సులభముగా సాధించగలరు. విద్యార్థులకు మంచి ఫలితములు. ఈ రాశి స్త్రీ -సురుషులకు వివాహములు కావలసిన వారికి వివాహములు జరుగును.  రాహు, కేతు దోష నివారణకు దుర్గాస్తోత్ర పారాయణ, సప్తశతీ పారాయణలు, చేయవలెను. సుబ్రహ్మణ్యుని, దుర్గాదేవిని దర్శించవలయును.

కర్కాటక రాశి ఫలితములు (ఆదాయం - 11, వ్యయం - 8, రాజపూజ్యం - 5,  అవమానం - 4)



పునర్వసు : 4 పాదము, పుష్యమి : 1,2,3,4 పా. ఆశ్లేష : 1,2,3,4 పా  -  గురుని తృతీయరాశి సంచారం సెప్టెంబరు 12 వరకు ఆపదలను కలిగించును. తదుపరి అర్ధాష్టమ స్థాన సంచారం,  వ్యయము, సౌఖ్య లోపము - మాతృవర్గ మూలక క్లేశములు ఉండును, శని షష్ఠరాశి సంచారం ధనలాభము.  ఈ రాశివారికి సంవత్సరమంతయు గురు బలము లేదు. ఒక్క శని బలము యుండుటనే సామాన్య ఫలితము కలుగును. విద్యార్థులు కష్టించినను ఫలితముండదు.  శివాభిషేకములు శివస్తోత్ర పారాయణలు జరుపవలెను. రాహు - కేతు దోష నివారణకు సుబ్రహ్మణ్య దుర్గాస్తోత్ర పారాయణలు చేయవలెను.

**సింహరాశి** ఫలితములు (ఆదాయం - 14 వ్యయం  - 2 రాజపూజ్యం - 1 అవమానం - 7)



మఖ : 1,2,3,4 పాదములు , పుబ్బ : 1,2,3,4 పా. ఉత్తర : 1 పాదం -  సెప్టెంబరు 12 వరకు  గురుడు కన్యారాశి సంచారం ధనలాభము, కుటుంబ సౌఖ్యమును, తదనంతరం తులారాశి సంచారకాలం ఆపదలను కలిగించును. పుత్ర మూలక క్లేశములు, బుద్ధిమాంద్యం, మాతృమూలక క్లేశములు, బంధు విరోధము, సౌఖ్యహాని ధనహాని, స్థానచలన సూచనలు ఉన్నవి  కేతువు కుంభరాశి సంచార కాలం మానసిక భయాందోళనలు, ఆగష్టు 17 నుండి యోగింతురు.

**కన్యారాశి** ఫలితములు (ఆదాయం - 2, వ్యయం - 11, రాజపూజ్యం - 4, అవమానం - 7)



ఉత్తర : 2,3,4 పాదములు ,హస్త : 1,2,3,4 పా చిత్త : 1,2 పా -  ఈ రాశివారికి గురుడు సెప్టెంబరు 12 నుండి, శని జూన్ 20 నుండి అక్టోబరు 25 వరకు రాహువు ఆగష్టు 17 నుండి కేతువు వత్సరాది నుండి ఆగష్టు 17 వరకు యోగింతురు. ఈ రాశివారికి గురు రాహు బలము పూర్తిగా కలవు. గురుని జన్మరాశి సంచారంలో శారీరక మానసిక రుగ్మతలు, అధిక ఖర్చులు, స్థానచలన సూచనలు, రాహువు లాభరాశి సంచారం అపూర్వ ధనలాభం, విజయప్రాప్తి, ఈ రాశి స్త్రీపురుషాదులకు వివాహము కావలసినవారికి వివాహము  జరుగును, ఉద్యోగప్రాప్తి. గురు, రాహు బలములు ఉండుటచే సకల శుభములుకలుగును. విద్యార్థులు ఉత్తమ  ఫలితాలను సాధింతురు.   శివాభిషేకము చేయించి, తిల దానమిచ్చుట చేయవలెను.శివ పార్వతులను దర్శించవలయును.



**తులారాశి** ఫలితములు (ఆదాయం - 14, వ్యయం - 11, రాజపూజ్యం - 7, అవమానం - 7)

చిత్త : 3,4 పాదములు ,స్వాతి : 1,2,3,4 పా విశాఖ : 1,2,3 పా - సెప్టెంబరు 12 వరకు గురుని వ్యయరాశి సంచారము శుభమూలక ధన వ్యయం, పుణ్యక్షేత్ర దర్శనం, స్థానచలన సూచనలు తదుపరి జన్మరాశి సంచార కాలంలో శారీరక మానసిక అనారోగ్యము స్థానచలనం, శని తృతీయరాశి సంచార కాలం సంపద నిచ్చును. ఈ రాశివారికి వత్సరారంభం నుండి ఆగష్టు 17 వరకు రాహువు జూన్ 19 వరకు శని బలము కలదు. విద్యార్థులు కష్టపడిననూ ఫలితము సామాన్యం రాజ్యస్థాన రాహుదోష నివారణకు, అర్ధాష్టమ కేతుదోష నివారణకు సు బ్రహ్మణ్య స్తోత్ర, దుర్గా స్తోత్ర సప్తశతీ పారాయణలు జరుపవలెను.



**వృశ్చికరా రాశి** ఫలితములు (ఆదాయం - 5, వ్యయం - 5 , రాజపూజ్యం - 3, అవమానం - 3)

విశాఖ : 4 పా అనూరాధ : 1,2,3,4 పా ,జ్యేష్ట : 1,2,3,4, పాదములు - ఈ రాశివారికి గురుని లాభరాశి సంచారం సెప్టెంబరు 12 వరకు ధనలాభం, సంతోషం ఇస్తుంది. శనికుటుంబస్థాన సంచారం వలన కుటుంబ హాని - ధనహాని - స్థానచలనం, వక్రించే ఆపదలు, అనారోగ్యం రాహువు రాజ్యస్థాన సంచారం తగవులు, కార్యహాని, గౌరవభంగము ఉంటుంది, భాగ్యరాశి సంచారం ధనలాభం పుత్ర మూలక సుఖం, కేతువు అర్ధాష్టమ సంచారం ఆపదలు మాతృవర్గ మూలక క్లేశములు, సుఖలోపం, తృతీయరాశి సంచారం సోదరమూలక క్లేశ ములు, దుఃఖము. కలిగించును. ఏలినాటి శని క్రుంగదీయును. విద్యార్థులు గ్రేడులను సాధించలేరు. శివాభిషేకములు దత్తాత్రేయ, శివస్తోత్ర పారాయణాలు జరుపవలెను ఏలినాటి శని దోషనివారణకు శివాభిషేకములు, తిలదానమీయవలెను.



**ధనూరాశి** ఫలితములు (ఆదాయం - 8, వ్యయం - 11 , రాజపూజ్యం - 6, అవమానం - 3)

మూల : 1,2,3, 4 పాదములు , పూ॥ షాడ : 1,2,3,4 పాద. ఉ॥షా : 1 పా - వీరికి గురుడొక్కడే యోగించును. రాహువు ఆగష్టు 17 వరకు అనుకూలుడు, శనిబలము, కేతు బలము లేవు, గురుని రాజ్యస్థాన సంచార కాలము సకల కార్యసిద్ధి. పుత్రమూలక లాభం. శని జన్మ, ద్వాదశ రాశుల సంచారకాలంలో త్రిప్పట, ధన వ్యయము, కాలయాపన, చింత, ఆరోగ్యభంగము. వీరు గురుబలముచే ఎంత టి కార్యమునైనను పూర్తి చేయగలరు., విద్యార్థులు, గ్రేడులను సాధింతురు. శివాభిషేకములు. తిలదానమిచ్చుట, శనివారం నియమములు, ఆంజ నేయ ఆరాధన వేలు.



**మకరరాశి** ఫలితములు (ఆదాయం - 11, వ్యయం - 5, రాజపూజ్యం - 2, అవమానం - 6)

ఉత్తరాషాడ : 2,3,4 పా॥, శ్రవణం : 1,2,3,4 పాద. ధనిష్ఠ : 1,2 పా - ఈ రాశివారికి గురుడొక్కడే యోగించును, శని బలము జూన్ 20 నుండి ఆక్టోబరు 25 వరకు కలదు. రాహువు , కేతువు లల బలము లేదు. గురుని భాగ్యస్థాన సంచారం ధనలాభం, దైవ భక్తి, రాజ్యస్థాన సంచారకాలం యత్న కార్యసిద్ధి సంతోషము, సన్మానములను పొందుట. ఏలినాటి శని వ్యయ సంచారము మనో వ్యాకులము. రాహువు సప్తమ సంచారము, భయము కేతువు ధన స్థాన సంచారం కుటుంబ కలహోము, ధన నష్టం, జన్మరాశి సంచారం భయం, ఈ రాశి విద్యార్థులు గురుబలముచే ఉన్నత శ్రేణులను సాధింతురు. శివస్తోత్ర పారాయణలు ఆంజనేయ స్తోత్ర పారాయణ సుందర కాండ పారాయణ - శనివార నియమములు పాటించుట వలన వేలు జరుగును.







**కుంభరాశి** ఫలితములు (ఆదాయం - 11, వ్యయం - 5 ,రాజపూజ్యం - 5, అవమానం - 6)

ధనిష్ట : 3, 4, పా శతభిషం : 1,2,3,4 పా॥, పూర్వాభాద్ర : 1,2,3, పాదములు - ఈ రాశివారికి గురుడు అష్టమరాశి సంచార కాలములో సెప్టెంబరు 12 వరకు ధన నష్టము, ఆరోగ్య భంగము, స్థానచలనమును, తదనంతరం భాగ్యరాశి సంచార కాలములో ధనలాభం, పితృవర్గ మూలక సుఖమును కలిగించును. శని లాభస్థాన సంచార కాలములో ధనలాభమును, సకల కార్యసిద్ధిని కలిగించును. రాజ్యస్థాన సంచార కాలములో కార్య విఫలత్వమును, గౌరవ భంగమును కలిగించును. రాహువు సప్తమరాశి సంచార కాలములో సుఖములను, శత్రు నాశనమును కలిగించును కేతువు జన్మరాశి సంచార కాలంలో భయమును, వ్యయరాశి సంచార కాలములో దుఃఖమను కలిగించును.ఈ రాశివారికి గురు, శని రాహు బలములుండుటచే సకల కార్యములందును విజయము పొందెదరు. ఈశ్వరాభిషేఉకములు, ఈశ్వరస్తోత్ర పారాయణలు సలువవలెను. సుబ్రహ్మణ్య ఆరాధన, దుర్గాస్తోత్ర పారాయణ, మంగళ, శుక్రవార నియవమములను పాటించవలయును.

**మీనరాశి** ఫలితములు (ఆదాయం - 8, వ్యయం - 11, రాజపూజ్యం - 1, అవమానం - 2)

పూర్వాభాద్ర : 4 పా.ఉ.భాద్ర :1,2,3,4 పా , రేవతి : 1,2,3,4 పాదములు - ఈ రాశివారికి సంవత్సరాది నుండి సెప్టెంబరు 12 వరకు గరుబలముచే ఆరోగ్యము ఐశ్వర్యము, తదుపరి అష్టమరాశి సంచారం స్థానచలనమును, ధననష్టమును కలిగించును. శని రాజ్యస్థాన సంచార కాలంలో కార్యహాని కలిగించును. భాగ్యస్థాన సంచారం సుఖలోపం, రాహువు షష్టరాశి సంచార కాలం కార్యహాని కలిగించును. పంచమరాశి సంచారకాలంలో ధననష్టమును, పుత్రమూలక క్లేశములు, బుద్ధి మాంద్యములను కలిగించును. కేతువు వ్యయరాశి సంచారకాలంలో సుఖం ధనలాభమును కలిగించును గురుడు శని బలము లేదు. కావున ఈ రాశివారు విద్యార్థులు కష్టపడినను ఫలితములను సాధించలేరు. ఈశ్వర, దత్తాత్రేయ స్తోత్ర పారాయణలు చేయవలయును. వ్యయ. ేకతుదోష నివారణకు దుర్గా స్తోత్ర పారాయణలు, సుబ్రహ్మణ్య ఆరాధన జరుపవలెను.

**ముఖ్య గ్రహసంచారములు**

**గురుడు :** వత్సరాది నుండి సెప్టెంబరు 12 వరకు కన్యారాశి తదుపరి వత్సర మంతయు తులారాశి.

**శని :** వత్సరాది నుండి ఏప్రిల్ 6 వరకు ధనుస్సు (వక్రారంభం) ఆగష్టు 25 వరకు వృశ్చిక రాశి (వక్రత్యాగము)

**రాహుకేతువులు** : సంవత్సరాది నుండి ఆగష్టు 17 వరకు రాహువు సింహరాసి కేతువు కుంభరాశి తదనంతరం రాహువు కర్కాటక రాశి కేతువు మకర రాశి.




## జ్ఞాపకాల చినుకులు - అడపా పద్మ

జ్ఞాపకాల చినుకులు

సుప్రభాతం వినిపించే వేకువలో

శ్రావ్యంగా తట్టిలేపే అమ్మగొంతు

మధురజ్ఞాపకమై మదిలో మెదులుతుంది

వెన్నెల కురిపిస్తూ జాబిలి కనిపిస్తే

గోరుముద్దల రుచి చవిచూపిన

అమ్మ మమత కమ్మని జ్ఞాపకమై

ఎదలో కదులుతుంది

వానా కాలపు చిరుజల్లు

మేను జ్ఞాపకమై తలపుకొస్తుంది

అరచేత పండిన గోరింటాకు

ఎరుపులో అమ్మ అనురాగం

చల్లని జ్ఞాపకమై ఊరటనిస్తుంది.

తులసికోట దీప కాంతుల్లో

గోచరించే అపురూప జ్ఞాపకం

అమ్మరూపమై కనులముందు నిలుస్తుంది

అడుగడుగునా మాతృత్వాన్నినింపి

కాననంతాల కేగినా అమృతధారగా

కురిసి అనుక్షణం సేదతీర్చేది

అమ్మ జ్ఞాపకాల చినుకులే కదా!






# మన తెలుగు వారి వంట

## క్యారెట్ సేమ్యా బొబ్బట్లు



క్యారెట్ తురుము(చిన్నకప్పుతో) 2 కప్పులు

సేమ్యి (చిన్నకప్పుతో) 1/2 కప్పు

ఎండు కొబ్బరి తురుము - 1/4 కప్పు

బెల్లం తురుము - 5 స్పూన్లు

పంచదార - 5 స్పూన్లు

మైదా - 4 చిన్న కప్పులు

పాలు - 1 కప్పు

నెయ్యి- 2 స్పూన్లు

**తయారు చేసే విధానం :** ముందుగా మైదాలో కాస్త నెయ్యి వేసి తగినన్ని నీళ్ళు పోసి పూరి పిండిలా కలపాలి. సేమ్యాని పోడి పొడిగా ఉడక బెట్టాలి. ప్రెషర్ పాన్‌లో ఒక స్పూను నెయ్యివేసి క్యారెట్ తురుము వేగనివ్వాలి. తరువాత పాలుపోసి ఉడికించాలి పంచదార, బెల్లం వేసి, కరిగి దగ్గరకు వచ్చేవరకు ఉడికించాలి చివరిగా ఎండు కొబ్బరి తురుము, జీడిపప్పు పొడివేసి కలపాలిఉడికించిన సేమ్యాన్ని కూడవేసి కలపి చిన్న ఉండలుగా చేసుకోవాలి మైదాపిండిని పూరీలా చేసి దాని మధ్యలో క్యారెట్, సేమ్యి మిశ్రవాన్ని పెట్టి అంచులు మూసేసి చేత్తేనే బొబ్బట్లు మాదిరిగా వత్తాలి. ఇలాగే అన్నీచేసి పెనంమీద నెయ్యి వేస్తూ రెండువైపులా కాల్చి తియ్యాలి.

---

## చిలకడ దుంపల బాల్స్ (స్వీట్ పొటాటొ బాల్స్)



కావలసిన వి : చిలకడదుంపలు - 4

గోధుమ పిండి : 2 కప్పులు

కార్న్ పౌడర్ : 1 స్పూను

పంచదార : 2 కప్పులు

ఉప్పు : చిటికెడు

బాగా మరిగించిన పాలు : 1/2 కప్పు

వంటసోడా - కొంచెం

నూనె వేయించటానికి సరిపడా

తయారు చేసే విధానం : చిలకడ దుంపల్ని ఉడికించి పొట్టుతీసి మెత్తగా చేయాలి అందులోనే పంచదార పొడివేసి బాగాకలపాలి. తరువాత గోధుమ పిండి, కార్న్‌ఫ్లోర్, వంటసోడా, ఉప్పు వేసి కలపాలి. తరువాత కొంచెం కొంచెం పాలు పోస్తూపిండిని కలిపి ఒక గంట పక్కన ఉంచాలి. వీటిని చిన్న చిన్న ఉండలుగా చేసి నూనెలో వేయించాలి.

## గోంగూర పులిహోర -- సురేఖ



**కావలసిన పదార్థాలు :**

బియ్యం - 2 కప్పులు

గోంగూర - 2 కట్టలు,

పసుపు - అర టీస్పూన్,

కరివేపాకు - కొద్దిగా,

మెంతులు - అర టీస్పూను,

ఎండు మిర్చి - 4

ఉప్పు - తగినంత

**పోపు కోసం :**

శనగపప్పు - 1 టేబుల్‌స్పూను, మినప్పప్పు - 1 టేబుల్ స్పూను,

ఆవాలు, జీలకర్ర - అర టీస్పూను, ఎండుమిర్చి - 2, తరిగిన పచ్చిమిర్చి - 4 పల్లీలపొడి - 2 టీస్పూన్లు, నూనె - 3 టేబుల్ స్పూన్లు.

**తయారీ విధానం :**

అన్నం వండి చల్లార్చి చిటికెడు పసుపు, ఒక టేబుల్ స్పూను నూనె, కొద్దిగా ఉప్పు, కొన్ని గోంగూర ఆకులు వేసి కలిపి పక్కన పెట్టుకోవాలి. తర్వాత కొంచెం నూనెలో గోంగూరను చిన్న మంట మీద ఉడికించి పక్కన పెట్టుకోవాలి. ఒక బాణలిలో ఒక టేబుల్ స్పూను నూనె పోసి వేడెక్కాక ఆవాలు, మెంతులు, ఎండు మిర్చి వేసి వేగించి మిక్సీలో మెత్తగా రుబ్బాలి. తర్వాత గోంగూరను కూడా వేసి ఒక తిప్పు తిప్పాలి. తాలింపు వేసి ఆ గిన్నెలోనే అన్నం, గోంగూర పేస్ట్ వేసి బాగా కలపాలి. చివరగా పల్లీల పొడి, తగినంత ఉప్పు వేసి కలిపి దించేయాలి.

---




















# వాట్స్ సంబరాలు













# Suveen Vuppala

**HomeSmart Advisors Eastside**

Serving new home buyers/investors in Seattle area for the last nine years

## Helping you find your way home.



Bellevue : Redmond : Kirkland : Bothell

If you are looking to buy a home in the Eastside or Greater Seattle area, I can help you achieve that dream.
Successfully closed hundreds of homes in the Puget Sound area for the last nine years.
**Call or email for special incentives and commission credits.**

Issaquah : Sammamish : Renton

**Suveen Vuppala** **E-mail : suveenv@gmail.com** **Phone | 425-445-4604**